**కామెడీ కథ**

**వీర్రాజుకి పరమానందంగా వుంది. ఆ ఆనందం రేపుతున్న పులకరింపుతో అతనికి ఏ ఒక్క పనిమీదా మనసు నిలవడం లేదు. ఏ ఒక్క ప్రదేశంలో కాలు నిలవడం లేదు. అదోరకమైన తన్మయత్వంతో ఇంట్లోని గదులన్నీ కలతిరిగేసి గుమ్మాలకి, గడపలకి... తలని, కాళ్ళని చాలాసార్లు తగిలించి అన్నిసార్లూ విరుచుకుపడబోయి చాకచక్యంగా నిలదొక్కుకున్నాడు. అంతటితో ఆగకుండా స్నానం చేయించమని అడిగిన బాబిగాణ్ణి ఏకంగా బక్కెట్‌లో కుదేసి, బావిలోకి చేదవేసి పైకి లాగేడు. తెల్లవారి లేచిన దగ్గర్నుండీ తనలోనే నవ్వుకుంటూ వింతగా ప్రవర్తిస్తున్న భర్తని గమనిస్తూ వున్న వెంకటలక్ష్మి... అతనికి గాలో, ధూళో సోకి వుంటుందని ఖరారు చేసుకుని, అప్పటికప్పుడే భూతవైద్యుణ్ణి కలవాలని నిర్ణయించేసుకుంది.**

# వీర్రాజు... విమాన ప్రయాణం

తన ప్రవర్తనకు ప్రతికూలంగా స్పందిస్తున్న భార్యను ఏమాత్రం గమనించే స్థితిలో లేని వీర్రాజు.. గుండెల్లో గంతులేస్తున్న హుషారు సద్దుమణిగేదాకా ఇల్లంతా చెడతిరిగి, ఆఖరుకి కుర్చీలో కూలబడ్డాడు. ఆ తర్వాత అసాధ్యంగా భావిస్తూ వచ్చిన తన చిన్నప్పటి కలను నిజం చేస్తూ స్వర్గానికి ప్రవేశ రసీదు లాంటి ఓ కాగితాన్ని జేబులోంచి మునివేళ్ళతో బైటకు లాగి మడతలు విప్పాడు.

'వీర్రాజు గారికి,

కంగ్రాట్స్! 'ఇస్తా..రా!' సినిమా కాంటెస్ట్‌కి మీరు పంపించిన ఆన్సర్ మా సమాధానంతో మ్యాచ్ అయింది. మేం తీసిన లక్కీ డ్రాలో 'బంపర్ ప్రైజ్ విజేతగా మీరు సెలక్ట్ అయ్యారని తెలియజేయడానికి సంతోషిస్తున్నాం. 'అమెరికా'కు రాను పోను విమాన టిక్కెట్లను బంపర్ బహుమతిగా మేం మీకు అందజేస్తున్నాం. కాబట్టి ఈ ఉత్తరం అందిన వారం రోజులకు లగేజీతో నేరుగా ఎయిర్‌పోర్ట్‌కు వచ్చి టిక్కెట్స్ కలెక్ట్ చేసుకుని అట్నుంచటే ఆనందంగా 'అమెరికా' చెక్కేయండి. ఆల్ ది బెస్ట్! థాంక్యూ!'

తన మధ్యతరగతి జీవితానికి అందనంత ఎత్తులో గిరికీలు కొట్టే విమానంలాగే.. విమానం ఎక్కాలనే తన కల ఇంతకాలానికి నిజమవ్వబోతోంది! ఎన్నాళ్ళనుండీ కలలు కంటున్నాడనీ? పుట్టి బుద్ధెరిగినప్పట్నుండీ... ఇప్పటివరకూ విమాన శబ్దం విన్పించడం ఆలస్యం... ఆఖరుకు సిటీబస్‌లో ప్రయాణిస్తున్నా, కిటికీలోంచి జిరాఫీలా మెడ బైటకు సాగదీసి అయినా చూడాల్సిందే! బంపర్ బహుమతి పుణ్యమా అని విమానం ఎక్కే అవకాశం రావడంతో మురిసి ముక్కలైపోతూ ఆ వార్తని భార్య చెవిన వేశాడు.

అంత విన్న వెంకటలక్ష్మి 'గాలా... ధూళా... ఇదేదో పిచ్చికి పరాకాష్ట లాగుంది' అనుకుని ముందు భయపడి తర్వాత భర్త సాక్ష్యంగా చూపించిన ఉత్తరం చదివి నమ్మినా, పెదవి విరిచేసింది.

''బాగుంది సంబడం! టిక్కెట్లుండగానే సరా. దేశంగాని దేశంలో ఖర్చులకి డబ్బు కావద్దూ! అయినా డబ్బొక్కటి వుండీ ఏం లాభం? తెల్లవాళ్ళలో కలిసిపోడానికి మీకసలు ఒక్క ఇంగ్లీషు ముక్కైనా వచ్చేడిస్తేగా?''

భార్య లేవనెత్తిన అనుమానాలతో అప్పటికి ఏడ్వలేక నవ్వి ఊరుకున్నా, బంగారం లాంటి అవకాశం చేజారిపోతుందేమోననే భయం అతన్ని క్షణక్షణానికీ కృంగదీయడం ప్రారంభించింది. ఆ తర్వాత మనసు కాస్త కుదుట పరచుకొని, సలహా కోసం స్నేహితుడిని ఆశ్రయించాడు.

''నీలాంటోళ్ళకి చిటికెలో ఇంగ్లీషు నేర్పే సంస్థలు గల్లీకి గంపెడుండగా అంత భయపడుతావేంట్రా? అయినా వంటపట్టకపోడానికి అదేమైనా బ్రహ్మవిద్యా? ఆలస్యం చేయకుండా ఓ మంచి స్పోకెన్ ఇంగ్లీష్ ఇన్‌స్టిట్యూట్‌లో చేరిపో!'' అంటూ అలవాటు ప్రకారం వీర్రాజు భుజంపై బలంగా చరిచాడు బాలు.

స్నేహితుడి సలహాతో వీర్రాజు ముఖంలో తాండవిస్తున్న ప్రేతకళ స్థానంలో జీవకళ జీవం పోసుకుంది. ఆనక వీర్రాజు తన మనసుని తొలిచేస్తున్న మరో అనుమానాన్ని కూడా బైటపెట్టాడు.

''అమెరికా వెళ్లే ఛాన్సే రావాలిగానీ వెధవ డబ్బు దగ్గర వెనకాడతాట్రా ఎవరేనా? ఇక్కడ ఇనప సామాను కొన్నంత చవకగా అక్కడ బంగారపు వస్తువులే కొనేయవచ్చు. నా మాటవిని తల తాకట్టు పెట్టయినా చేతనైనంత ఎక్కువ డబ్బు తీసుకెళ్లి అంతకు పదింతల అమెరికా బంగారం కొని తీసుకురా. ఆ తర్వాతి కథ నడిపించడానికి నేనున్నాగా!'' అభయం ఇచ్చేశాడు బాలు.

జీవితంలో రాక రాక వచ్చిన అవకాశాన్ని చేజార్చుకోడానికి ఏమాత్రం మనసొప్పని వీర్రాజుకి స్నేహితుడి సలహాలతో కొండంత బలం వచ్చేసింది. డబ్బుకోసం భార్యను కాళ్లా వేళ్ళా పడి అయినా ఆవిడచేత నగలు తాకట్టు పెట్టించాలని నిశ్చయించుకొని ఇంటిదారి పట్టాడు. ఇల్లు చేరువయ్యేకొద్దీ మహంకాళి అవతారం దాల్చబోయే భార్యారూపం కళ్లముందు మెదలడంతో అతని కాళ్లు సన్నగా వణకడం ప్రారంభించాయి. ఇల్లు సమీపించి అదురుతున్న గుండెలతో ఇంటి తలుపు తట్టాడతను. పిలిచేందుకు నాలిక తడారిపోయి చాలాసేపైంది.

అపరచండీ అవతారం కాస్తా మాయమై... ఆ స్థానాన్ని దేవతామూర్తెవరో ఆక్రమించినట్టు చిరునవ్వుతో తలుపు తీసిన భార్యను చూసి అయోమయంలో పడ్డాడు వీర్రాజు. అతన్ని మరింత కన్ఫ్యూజ్ చేస్తూ, వెంకటలక్ష్మి వెనకనుండి బిలబిలమంటూ కాలనీవాళ్లంతా బెల్లం మీద పడి ఆకలిగొన్న ఈగల్లా వీర్రాజు మీదకు ఎగబాకి అభినందనలతో తడిపేశారు. వాళ్లలో కాస్త ముందుచూపు గల నలుగురైదుగురు అతని మెడలో పూలదండలు కూడా వేసేశారు.

అంత రెస్పాన్స్ ఊహించలేని వీర్రాజుకి తక్షణం ఎలా స్పందించాలో అర్థంగాక అమాయకంగా భార్య వంక చూశాడు.

''అదేంటండీ అలా చూస్తారు? మీ అమెరికా ప్రయాణం గురించి తెలిసి వీళ్లంతా మిమ్మల్ని అభినందించడానికి ఎప్పట్నుంచో కాచుక్కూర్చున్నారు. మీరు బయల్దేరి వెళ్లేరోజు కాలనీ వాళ్లంతా కలిసి మీకు ఘనంగా సన్మానం చేయాలని కూడా నిర్ణయించుకున్నారుట!'' ముఖం చాటంత చేసుకుని చెప్పింది వెంకటలక్ష్మి.

''అవునండీ! మా ముచ్చట మీరు తీర్చక తప్పదు'' అంటూ వీర్రాజుని మరోసారి అభినందించి వాళ్లంతా వెళ్లిపోయాక, బాత్‌రూమ్‌లో దూరి ఆలోచించడం మొదలెట్టాడు వీర్రాజు. అతన్ని ఆశ్చర్యానికి గురిచేస్తూ అక్కడ వేడినీళ్లు ఆహ్వానం పలికితే.. బైటికొచ్చాక ఘుమఘుమలాడే వంటకాలు అతనికి స్వాగతం చెప్పాయి.



అనుకూలించిన వాతావరణానికి లోలోన ఆనందపడిపోతూ మనసులోని ఆలోచన బయట పెట్టాలనుకుంటూ వుండగా, వెంకటలక్ష్మే ముందుగా నోరు తెరిచింది.

''ఏవండీ! అమెరికాలో బంగారం కారుచవక అని మన పక్కింటి పిన్నిగారు చెప్పారు. కాస్త నా బంగారం కుదువపెట్టి ఆ డబ్బుతో రెట్టింపు అమెరికా బంగారం తెచ్చివ్వరూ?''

అది విన్న వీర్రాజు తన మార్గం అంత తేలిగ్గా సుగమం అయినందుకు ఉబ్బి తబ్బిబ్బైపోయాడు. ఆ మరుసటిరోజే భార్య నగలన్నీ తాకట్టు పెట్టేసి అందులో ఐదువేలు ఇంగ్లీషు మాస్టరుకి చదివించి, ఇంటికొచ్చి వారంలో ఇంగ్లీషు భాష నేర్పేట్టు కుదుర్చుకున్నాడు. పదో తరగతి ముక్కీ మూలిగీ నాలుగేళ్ళకి గట్టెక్కించగలిగిన అతనికి ఇంగ్లీషు భాష వంటపట్టే సూచనలేవీ కనిపించకపోయినా అమెరికా ప్రయాణం పై ఆశకొద్దీ నాలుగు ముక్కలు ముక్కున పట్టించుకున్నాడు.

★ ★ ★

ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రోజు రానే వచ్చింది. ఆరోజే వీర్రాజు విమాన ప్రయాణం. అనుకున్నట్టే కాలనీ వాళ్ళంతా వీర్రాజుకి సన్మానం చేసి, అమెరికా నుండి వాళ్ళకోసం తేవలసిన లిస్టుల చిట్టాలు అతని చేతిలో కుక్కేశారు. విమాన ప్రయాణ ఆనందంలో అన్నింటికీ తలాడించి దగ్గిర బంధువులు, స్నేహితుడు బాలులతో కలిసి భార్యాసమేతంగా అద్దెకార్లో ఎయిర్‌పోర్ట్‌కి తరలి వెళ్లాడు వీర్రాజు.


కార్లోంచి దిగిన వీర్రాజుకి లైట్లలో వెలిగిపోతున్న ఎయిర్‌పోర్ట్ ఎంట్రన్స్... స్వర్గానికి ప్రవేశద్వారంలా కన్పించింది. తన వెంట వచ్చిన వాళ్లందరికీ ఎంట్రన్స్ టిక్కెట్లు కొని, లోనికి తీసుకువెళ్లి కుర్చీల్లో కూర్చోబెట్టి ఎంక్వయిరీ కౌంటర్ వైపు నడిచాడు.

అక్కడ కూర్చుని వున్న రంభ లాంటి ఓ అమ్మాయి చిరునవ్వు రువ్వి వీర్రాజుని అడిగింది.

''ఎస్..వాట్ కెన్ ఐ డూ ఫర్ యూ?''

ఆ అమ్మాయి అందానికి తల తిరిగిపోయినట్లై కంఠతా పట్టిన ఇంగ్లీషు ముక్కలన్నీ మర్చిపోయాడు వీర్రాజు. ''అంటే... అదీ... ఐ వీర్రాజు... కాంటెస్ట్... బంపర్ ప్రైజ్... అమెరికా టిక్కెట్స్...'' అంటూ బధిరుల వార్తలు చదివేవాడిలా గాల్లో చేతులూపాడు.

ఎర్ర జీన్స్ ప్యాంట్, పసుపురంగు టీషర్ట్‌తో మోడర్న్ గెటప్ వేసిన రాతియుగం నాటి ఆదిమానవుణ్ణి తలపిస్తున్న వీర్రాజు అవతారానికి నవ్వొచ్చినా... ఇంగ్లీషును కోడ్ లాంగ్వేజ్‌గా అతనుపయోగిస్తున్న తీరుకు అతనివంక జాలిగా చూసింది. కాస్త ఆలస్యంగా బుర్రకి పనిచెప్పిన వీర్రాజు జేబులోంచి కాంటెస్ట్ తాలూకు ఉత్తరాన్ని తీసి ఆమెకందించాడు.



అది చదవడంతోటే ఆ అమ్మాయి అతని వంక మరో నవ్వు విసిరి దగ్గరలో వున్న వేరొక కౌంటర్ చూపించింది అతనికి. అక్కడికెళ్ళి కౌంటర్‌లోని కుర్రాడికి ఉత్తరం అందించాడు వీర్రాజు.

''కంగ్రాట్స్ సర్! సో...యు ఆర్ లక్కీ విన్నర్ ఆఫ్ ద బంపర్ ప్రైజ్! హియర్ ఆర్ యువర్ టు

గోగుమళ్ల కవిత

**ఎం.మోహన్‌కుమార్**
చదువు:ఎం.ఏ, బి.ఇడి,
వయసు:28సం.లు, హాబీలు:కలం స్నేహం,
అడ్రస్:ఎం.మోహన్‌కుమార్, కేరాఫ్ టౌన్‌సన్ టైలర్స్, కోదాడ, నల్లగొండ-508206

**శ్రీనాయుడు**
చదువు:బి.యస్సీ, హాబీలు:ప్రకృతి ఆరాధన,
అడ్రస్:శ్రీనాయుడు, కాకర్లవారిపల్లె, చక్రం పేట, పెనగలూరు-516128

**ఎం.వి.శ్రీనివాసులు**
చదువు:ఇంటర్, వయసు:26సం.లు,
హాబీలు:సినిమాలు చూడడం,
అడ్రస్:ఎం.వి.శ్రీనివాసులు, సన్నాఫ్ వెంకటేష్, ఇం.నెం:4-263, బి.సి.కాలనీ, బైరెడ్డిపల్లె మండలం, చిత్తూరు

**దాసరి బాబూరావు**
చదువు:బి.ఏ, వయసు:38సం.లు,
హాబీలు:కవితలు రాయడం, అడ్రస్:దాసరి బాబూరావు, కేరాఫ్ వనిత బ్యూటీపార్లర్, రామ కృష్ణ థియేటర్ కాంప్లెక్స్, కామనూరు-516175

**సి.మాధవరావు**
హాబీలు:కలం స్నేహం, అడ్రస్:సి.మాధవ రావు, ఇం.నెం:ఇ.యస్-1173, ఎయిర్‌ఫోర్స్ అకాడమీ, హైదరాబాద్-43

**సయ్యద్ హుస్సేన్**
వయసు:20సం.లు, హాబీలు:కవితలు రాయడం, అడ్రస్:సయ్యద్ హుస్సేన్, సన్నాఫ్ ఇబ్రహీం, ఇం.నెం:3-10-113, సాములవాడ, భువనగిరి-508116

# హలో ఫ్రెండ్

**కె.బాలనాగిరెడ్డి**
చదువు:ఇంటర్, హాబీలు:క్రికెట్,
అడ్రస్:కె.బాలనాగిరెడ్డి, ఇం.నెం:25/615/9, చామకాల్వ దగ్గర, రైల్వే స్టేషన్‌రోడ్, నంద్యాల-518502

**రాజు**
చదువు:మెకానికల్ డిప్లొమా,
వయసు:20సం.లు, హాబీలు:మ్యూజిక్,
అడ్రస్:రాజు, కేరాఫ్ పుష్పరాజు, తేగడ కాలనీ, చర్ల-507140

**కె.జగన్మోహన్**
చదువు:పదవతరగతి, వయసు:19సం.లు,
హాబీలు:పుస్తక పఠనం, అడ్రస్:కె.జగన్మోహన్, ఇం.నెం:4-613, శాంతినగర్, ఎర్రగుంట్ల-516309

**ఎ.సంగమేశ్వర్**
చదువు:ఆర్.యం.పి, హాబీలు:వైద్య సేవ,
అడ్రస్:ఎ.సంగమేశ్వర్, బాబిల్‌గాంవ్, సదాశివపేట-502291

**బొమ్మినేని కృష్ణబాబు**
చదువు:బికాం, హాబీలు:క్రికెట్,
అడ్రస్:బొమ్మినేని కృష్ణబాబు, సన్నాఫ్ లక్ష్మీనారాయణ, ఇం.నెం:2-760, సాంబశివనగర్, 5వలైన్, చిలకలూరిపేట

**ఎస్.ఎస్.వర్మ**
చదువు:బికాం, వయసు:22సం.లు,
హాబీలు:కలం స్నేహం, అడ్రస్:ఎస్.ఎస్.వర్మ, ఇం.నెం:50168, మంగలిబజార్, చెన్నూర్-504201

**కురువ శ్రీనివాసులు**
వయసు:35సం.లు, హాబీలు:కలం స్నేహం,
అడ్రస్:కురువ శ్రీనివాసులు, ఇం.నెం:9/326, కలుగొట్ల రోడ్, ఎమ్మిగనూరు-518360

**కె.చందు**
చదువు:బికాం, వయసు:23సం.లు,
హాబీలు:క్రికెట్, అడ్రస్:కె.చందు, సన్నాఫ్ శ్రీనివాసరావు, రామాలయం వీధి, సత్యనగర్, వినుకొండ-522647

---

అండ్ ఫ్రీ ఫ్లైట్ టిక్కెట్స్ సర్!'' ఉత్తరం చదివిన అతను వీర్రాజుని అభినందిస్తూ విమాన టిక్కెట్లను వీర్రాజుకి అందించాడు.

మ్యాటర్ అర్థం కాకపోయినా అతని చేతిలోని టిక్కెట్లను చూడగానే ఎగబడి లాక్కున్నంత పని చేసి దూరంగా కూర్చుని వున్న తన వాళ్లకేసి పరిగెత్తబోయాడు వీర్రాజు.

''హలో సార్! ఎక్స్‌క్యూజ్ మీ! త్వరగా ఆ టిక్కెట్లకి డబ్బు కట్టేస్తే మరో సావుగంటలో అమెరికా బయల్దేరబోయే ఫ్లైట్ క్యాచ్ చేయవచ్చు'' గట్టిగా అరచి చెప్పాడు కౌంటర్‌లోని ఉద్యోగి.

ఆ మాట చెవిన పడటంతోటే భూకంపం వచ్చినట్టు అదిరిపడి వెనక్కి తిరిగి భయపడుతూ అడిగాడు వీర్రాజు.

''ఏంటీ? డ..డబ్బు కట్టాలా? ఎ..ఎందుకు..ఎందుక్కట్టాలి?''

''ఎందుకేంటండీ! టిక్కెట్లకు డబ్బు కట్టకుండానే ఫ్రీగా అమెరికా చెక్కేద్దామనేనా మీ ఉద్దేశం?'' వీర్రాజుని క్రూరంగా క్రిందినుండి పైకిచూస్తూ గొంతుపెంచి అడిగాడతను.

అంతలో వాళ్లిద్దరి అరుపులకు వీర్రాజు తాలూకు గుంపంతా పరుగున వచ్చేసింది. విషయం అర్థమై వెంకటలక్ష్మి గుండెలు బాదేసుకుని తిమ్మిని బమ్మిని చేసైనా భర్తని అమెరికా పంపించేయాలనే ఆరాటంతో అడిగింది.

''టిక్కెట్లు కొనుక్కుని అమెరికా వెళ్లే పనైతే ఆ బంపర్ ప్రైజ్ మాకేం ఒరిగినట్టు? డబ్బుతో టిక్కెట్ కొన్పించేట్టయితే ఆ బహుమతికంత ఆర్భాటమెందుకు? అసలు టిక్కెట్ కొనే స్థోమతే వుంటే ఆయనీపాటికి అమెరికా వెళ్లలేకనా?''

''అవును. వెళ్లలేకనే!'' నెమ్మదిగా అన్నాడతను.

''అంటే?'' అందరూ కోరస్‌గా అరిచారు.

సెప్టెంబర్ 11న అమెరికాపై ఉగ్రవాదుల దాడుల ఫలితంగా ఆ దేశం వెళ్లే టూరిస్టులపై అమెరికా కఠినమైన ఆంక్షలు విధించింది. అమెరికా వెళ్లడమే అసాధ్యమైపోయిన ఇలాంటి పరిస్థితిలో ఆ దేశానికి రాను పోను టిక్కెట్స్ బుక్‌చేసి, బంపర్ ప్రైజ్ విజేతకు ఇవ్వాలనుకున్నారు. అమెరికాకి టిక్కెట్ పొందడమే అదృష్టం అని అందరూ అనుకుంటే... ఈయనగారికి ఆ టిక్కెట్స్ ఫ్రీగా ఇవ్వాలా!'' వంకరగా నవ్వుతూ అడిగాడు కుర్రాడు.

అప్పటికి అందరికీ విషయం పూర్తిగా అర్థమైంది. ఇంకా ఆశ చావని వెంకటలక్ష్మి ఆఖరిసారి అడిగింది.

''ఇక మా ఆయన టిక్కెట్లు కొనకుండా అమెరికా వెళ్లే దారే లేదా. మరిప్పుడు ఆయన్నేం చేయమంటారు?''




''అంబులెన్స్ పిలిపించి హాస్పిటల్‌లో చేర్పించండి. బ్రతికి బాగుంటే ఫ్రీగా అమెరికా టిక్కెట్స్ ఆఫర్ చేసే కాంటెస్ట్‌లో పాల్గొని గెలవమనండి'' అంటూ నేలమీద పడివున్న వీర్రాజుని చేత్తో చూపిస్తూ చెప్పాడతను.

హాస్పిటల్‌కి వెళ్లే దారిపొడవునా మిడిగుడ్లేసుకుని తనలో తానే నవ్వుకుంటూ కలవరిస్తున్నాడు వీర్రాజు ''విమానం.. అమెరికా.. డబ్బు..బంగారం!'' అంటూ.